చదువు

10

■ e-mail: edc@eenadu.in

హైదరాబాద్

మంగళవారం జనవరి 23, 2024 ఈనాడు

ఐటీలో అకౌంటెంట్?

బీకాం, సీఏ ఇంటర్ పూర్తిచేశాను. ఓ ఫార్మా డిస్ట్రిబ్యూషన్ ఏజెంట్ దగ్గర అకౌంటెంట్‌గా పదేళ్లుగా పనిచేస్తున్నా. ఐటీ కంపెనీలో అకౌంటెంట్‌గా ఉద్యోగం చేయాలంటే ఏ కోర్సులు చేయాలి? – షేక్ మెహరాజ్

■ మీకు బీకాం డిగ్రీ, సీఏ ఇంటర్‌తో పాటు, అకౌంటెంట్‌గా పది సంవత్సరాల వృత్తి అనుభవం ఉంది. ఈ అర్హతతో ఐటీ కంపెనీలో అకౌంటెంట్‌గా ఉద్యోగం పొందడం కష్టం కాకపోవచ్చు. ఐటీ కంపెనీలో అకౌంటెంట్ ఉద్యోగం చేయాలంటే- ఎంఎస్ ఎక్సెల్‌పై మంచి పట్టుతో పాటు, ట్యాలీ లాంటి అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్ మెరుగ్గా వాడగలిగే సామర్థ్యం ఉండాలి. సాధారణంగా ఐటీ కంపెనీల్లో అకౌంటింగ్ విభాగంలో ఎస్ క్యూఎల్ డేటాబేస్, ఈఆర్‌పీ లాంటి సాఫ్ట్‌వేర్లను వాడుతూ ఉంటారు. మీరు ఐటీ రంగంలో అకౌంటెంట్‌గా రాణించాలంటే పే సర్టిఫికేషన్, కంప్యూటరైజ్డ్ అకౌంటింగ్, ఎంఐఎస్, డీబీఎంఎస్ లాంటి సర్టిఫికెట్ కోర్సులతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు కూడా అవసరం. అవకాశం ఉంటే ఎంకాం (కంప్యూటర్స్) కోర్సును ఆన్‌లైన్/ దూరవిద్య ద్వారా చేసే ప్రయత్నం చేయండి.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

ఆయుర్వేద సంస్థలో వైద్య సిబ్బంది కొలువులు

న్యూదిల్లీలోని ఆల్ ఇండియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయుర్వేద (ఏఐఐఏ) స్టాఫ్‌నర్స్, ఫార్మసిస్ట్, స్టాఫ్ సర్జన్, జూనియర్ స్టాఫ్ సర్జన్, మెడికల్ ఆఫీసర్, ల్యాబ్ అటెండెంట్.. మొదలైన 140 పోస్టుల భర్తీకి ప్రకటన విడుదల చేసింది. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్, డిప్యుటేషన్ ప్రాతిపదికన భర్తీచేయనున్నారు. అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

మొత్తం 56 రకాల ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. డిప్యుటేషన్‌పైన తీసుకోవడానికి అభ్యర్థులు అందుబాటులో లేకపోతే.. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన ఎంపిక చేస్తారు.



1. స్టాఫ్‌నర్స్: 40 ఖాళీలు. వీటిల్లో అన్‌రిజర్వుడ్-18, ఓబీసీ-10, ఎస్సీ-05, ఎస్టీ-03, ఈడబ్ల్యూఎస్-04 ఉన్నాయి. నర్సింగ్‌లో బీఎస్సీ (ఆనర్స్)/ బీఎస్సీ నర్సింగ్ రెగ్యులర్ కోర్సు (4 ఏళ్లు)/ 2 ఏళ్ల పోస్ట్ బేసిక్ బీఎస్సీ నర్సింగ్ పాస్ అయ్యుండాలి. లేదా

✦ రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్టరై ఉండాలి. ✦ బీఎస్సీ నర్సింగ్ (ఆయుర్వేద) పూర్తిచేసినట్లయితే.. రాష్ట్ర ఆయుర్వేద నర్సింగ్ కౌన్సిల్/ బోర్డ్/ యూనివర్సిటీలో రిజిస్టరై ఉండాలి. లేదా

✦ జనరల్ నర్సింగ్ అండ్ మిడ్‌వైఫరీలో డిప్లొమా పూర్తిచేయాలి. ✦ రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్‌లో రిజిస్టరై ఉండాలి. ✦ 100 పడకల ఆసుపత్రిలో కనీసం రెండేళ్ల పని అనుభవం ఉండాలి. లేదా

✦ ఆయుర్వేద నర్సింగ్ అండ్ ఫార్మసీలో రెండున్నరేళ్ల రెగ్యులర్ డిప్లొమా కోర్సు పూర్తిచేయాలి. రాష్ట్ర ఆయుర్వేద నర్సింగ్ కౌన్సిల్/ బోర్డ్/ యూనివర్సిటీలో రిజిస్టరై ఉండాలి. ✦ 100 పడకల ఆసుపత్రిలో రెండేళ్ల పని అనుభవం ఉండాలి.

పేరొందిన ఆయుర్వేద ఆసుపత్రిలో పనిచేసిన వారికీ, కంప్యూటర్ వినియోగం తెలిసుండి.. ఆఫీస్ అప్లికేషన్లు, స్ప్రెడ్‌షీట్లు, ప్రజెంటేషన్లలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యమిస్తారు. గరిష్ఠ వయసు 35 సంవత్సరాలు.

2. పంచకర్మ టెక్నీషియన్: 15 ఖాళీలు. 10 పోస్టులను రెగ్యులర్‌గా, 5 పోస్టులను డిప్యుటేషన్ ప్రాతిపదికన భర్తీ చేస్తారు. పంచకర్మలో ఏడాది వ్యవధి ఉన్న డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేయాలి. ఆయుర్వేద ఆసుపత్రిలో 5 ఏళ్ల పని అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 30 సంవత్సరాలు.

3. ఫార్మసిస్ట్: 12. బీఫార్మా (ఆయుర్వేద) పూర్తిచేయాలి. లేదా ఆయుర్వేదిక్ ఫార్మసీ డిప్లొమా పూర్తిచేసి రెండేళ్ల ఉద్యోగానుభవం ఉండాలి/ 100 పడకల ఆయుర్వేద ఆసుపత్రిలో పనిచేసిన అనుభవం ఉండాలి. డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. గరిష్ఠ వయసు 27 సంవత్సరాలు.

4. పంచకర్మ థెరపిస్ట్: 5. పంచకర్మలో ఏడాది వ్యవధి ఉన్న డిప్లొమా/ సర్టిఫికెట్ కోర్సు పూర్తిచేయాలి. గుర్తింపు పొందిన ఆయుర్వేద ఆసుపత్రిలో ఏడాది పని అనుభవం ఉండాలి. గరిష్ఠ వయసు 25 సంవత్సరాలు.

5. ల్యాబ్ అటెండెంట్: 4 ఖాళీలు. మెడికల్ ల్యాబ్ టెక్నాలజీలో రెండేళ్ల రెగ్యులర్ డిప్లొమా పూర్తిచేయాలి/ బయాలజీ ఒక సబ్జెక్టుగా ఇంటర్మీడియట్ పాసవ్వాలి. వయసు 28 ఏళ్లు మించకూడదు.

ఇవే కాకుండా.. మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్, రిసెర్చ్ అసిస్టెంట్, జూనియర్ ఫిజియోథెరపిస్ట్, అప్పర్ డివిజన్ క్లర్క్, అసిస్టెంట్ స్టోర్ ఆఫీసర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, స్టోర్ ఆఫీసర్, లైబ్రేరియన్, జూనియర్ ఇంజినీర్-సివిల్, బయో మెడికల్, స్టోర్‌కీపర్... మొదలైన హోదాల్లో 64 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు.

దరఖాస్తు రుసుము ఎంత?

జనరల్/ ఓబీసీ/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు దరఖాస్తు రుసుము రూ.500. ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు రూ.250. దివ్యాంగులకు, డిప్యుటేషన్ పోస్టులకు దరఖాస్తు చేసే అభ్యర్థులకు ఫీజు లేదు. ఒకటికంటే ఎక్కువ పోస్టులకు దరఖాస్తు చేస్తే.. ప్రతి పోస్టుకూ వేర్వేరుగా ఫీజు చెల్లించాలి.

గరిష్ఠ వయసులో.. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు, ఎక్స్ సర్వీస్‌మెన్‌కు 3 ఏళ్లు, పీడబ్ల్యూబీడీలకు కేటగిరీని బట్టి 10-15 ఏళ్ల సడలింపు ఉంటుంది.

ఎంపిక ఇలా..

రాత పరీక్ష, ఇంటర్వ్యూ, డాక్యుమెంట్ వెరిఫికేషన్ ద్వారా అభ్యర్థులను ఎంపిక చేస్తారు. పరీక్ష విధానం, సిలబస్ కోసం ఏఐఐఏ వెబ్‌సైట్‌ను సందర్శించాలి.

✦ కొన్ని పోస్టులకు అవసరమైతే కంప్యూటర్ ఆధారిత ఆన్‌లైన్ పరీక్ష/ ఆఫ్‌లైన్ పరీక్షను దిల్లీలో నిర్వహిస్తారు. ఈ పరీక్షను ఇతర ప్రదేశాల్లోనూ నిర్వహించే అవకాశం ఉంటుంది.

✦ ఇంటర్వ్యూకు హాజరయ్యే ఎస్సీ/ఎస్టీ/ఓబీసీ అభ్యర్థులకు ప్రయాణ ఖర్చులను చెల్లిస్తారు.

దరఖాస్తుకు చివరి తేదీ: 31.01.2024 వెబ్‌సైట్: https://aiia.gov.in

సముద్రమంటే అందరికీ ఇష్టమే.. కానీ దానికి సంబంధించిన కెరియర్లలోకి వెళ్లడం కొందరికి కల! పైకి ప్రశాంతంగా కనిపిస్తూ లోపల మరో ప్రపంచాన్నే దాచుకున్న సాగరానికి సంబంధించి ఎన్నో వినూత్నమైన ఉద్యోగాలు అభ్యర్థుల కోసం ఉన్నాయి. వాటిలో ప్రవేశించడం ద్వారా కడలికి దగ్గరగా ఉంటూనే చక్కని కెరియర్‌ను అందిపుచ్చుకోవచ్చు.

సముద్రమంటే ఇష్టమా..!

సముద్రాలతో అనుసంధానమై ఎన్నో పరిశ్రమలు ఉన్నాయి. వ్యాపార, వాణిజ్య, పరిశోధన వంటి వివిధ రంగాలతో మమేకమై ఉద్యోగాలున్నాయి. వీటిలో కొన్ని ప్రాథమిక స్థాయివైతే.. మరికొన్ని లోతైన అధ్యయనం అవసరం అయ్యే కొలువులు. అవేంటంటే...

మెరైన్ బయాలజిస్ట్

బయాలజీ సబ్జెక్టును ఇష్టపడే వారికి ఇది సరైన ఎంపిక. వీరు సముద్రపు వాతావరణాన్ని అన్ని విధాలుగానూ పరిశీలిస్తారు. వివిధ జీవరాశుల వివరాలు సేకరిస్తారు. నీళ్లలో నివసించే విభిన్న జాతుల గురించి తెలుసుకుని అవి జీవవ్యవస్థను ఏ విధంగా ప్రభావితం చేస్తున్నాయో పరిశీలిస్తారు. చిన్న ఆల్గే వద్ద నుంచి పెద్ద కోరల్ రీఫ్స్ వరకూ అన్నింటి గురించి పరిశోధిస్తారు. సముద్ర జీవరాశులు ఏ విధంగా ప్రవర్తిస్తాయి, ఎలా జీవిస్తున్నాయి, వాటికొచ్చే వ్యాధులు, వాటిపై ప్రభావం చూపే వివిధ వాతావరణ పరిస్థితులు, మనుషుల వల్ల కలిగే మార్పులు.. ఇలా అన్నీ గమనిస్తారు. ఈ ప్రక్రియలో అద్భుతమైన సముద్ర అంతర్భాగాలను, సుందరమైన తీరాలను చూసే అవకాశం దక్కుతుంది. సైన్స్, బయాలజీ విద్యార్థులు దీన్ని ఎంచుకునే వీలుంది. ప్రాథమిక స్థాయి ఉద్యోగాలకు డిగ్రీ, పీజీ సరిపోతుంది. పరిశోధకులు, బోధకులు కావాలంటే డాక్టరేట్ ఉండాలి.

మెరైన్ టెక్నీషియన్

సముద్రాల్లో ప్రయాణించే నౌకల, పడవల తయారీలో మెరైన్ టెక్నీషియన్లు ముఖ్యపాత్ర పోషిస్తారు. వివిధ ఉపకరణాలను వినియోగించి తయారీ, బాగుచేయడం వీరి ప్రధాన విధి. ప్రొపెల్లర్స్, హల్స్, ఇంజిన్స్, నావిగేషన్ సామగ్రి, సెయిల్స్, రిగ్గింగ్ వంటివి తయారీలో వీరిది ముఖ్యపాత్ర. రిఫ్రిజిరేషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ - క్యాబినెట్రీ, స్టీరింగ్ గేర్, యాక్సెసరీస్, శానిటేషన్ ఎక్విప్‌మెంట్ వంటివి ఏర్పాటుచేస్తారు. ఈ ఉద్యోగాలకు మెకానికల్ పరిజ్ఞానం అవసరం. మెరైన్, ఆటోమోటివ్, మోటార్‌స్పోర్ట్స్, హెవీ ఎక్విప్‌మెంట్ రిపేర్‌లో అనుభవం ఉండాలి.

ఓషన్ ఇంపోర్ట్ మేనేజర్

ఓషన్ ఇంపోర్ట్ మేనేజర్ దేశవిదేశాల సరకు ఇంపోర్ట్‌ను దగ్గరుండి పర్యవేక్షిస్తారు. రోజువారీగా జరిగే వివిధ రకాల వస్తువుల దిగుమతి సజావుగా సాగేలా చూస్తారు. కస్టమర్లకు ప్రణాళిక, సలహాలు ఇవ్వడంలో సహాయపడతారు. వస్తువులను సురక్షితంగా, సమయానికి గమ్యస్థానానికి చేరేలా ప్రణాళికలు రచిస్తారు. లాజిస్టిక్స్, సప్లై చెయిన్ మేనేజ్‌మెంట్ రంగంలో ఈ నిపుణులకు మంచి డిమాండ్ ఉంది. మేనేజ్‌మెంట్ విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ తర్వాత ఈ ఉద్యోగాలకు ప్రయత్నించవచ్చు.

మెరైన్ మేనేజర్

వివిధ పనుల మీద నెలల తరబడి సముద్రం మీద ఉండే ఓడల్లో ఎన్నో విభాగాలు కలిసి పనిచేస్తుంటాయి. అందులో అందరినీ సమన్వయం చేసుకుంటూ పని సజావుగా సాగేలా చూడటం వీరి ప్రధాన విధి. ఒక షిప్‌లో రోజువారీ జరిగే ఆపరేషన్స్‌ను వీరు క్షుణ్ణంగా పరిశీలిస్తారు. స్టాఫ్‌కు విధులను కేటాయించడం, క్రూలో ఉన్న ప్రతి సభ్యుడినీ పట్టించుకోవడం, ప్రయాణంలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడం.. ఇటువంటి విధులుంటాయి. మారిటైమ్ బిజినెస్ విభాగంలో కనీస డిగ్రీ తర్వాత ఉద్యోగానికి ప్రయత్నించవచ్చు.

మెరైన్ ఎకాలజిస్ట్

జీవ రాశులకూ, వాతావరణానికీ మధ్య ఉన్న సంబంధాన్ని అధ్యయనం చేసేవారే ఎకాలజిస్ట్. వీరు మొక్కలు, జంతువులు, ఇతర జీవరాశులకు సంబంధించిన పరిశోధనలు జరుపుతారు. జీవం ఉన్న చోట ఎక్కడైనా వీరు పని చేస్తారు, సముద్రంలో కూడా ఇదే విధంగా చేయవచ్చు. వారే మెరైన్ ఎకాలజిస్టులు. ఆక్వాటిక్ సిస్టమ్స్, నీటిలో ఉండే జీవం వాతావరణంతో అనుసంధానమయ్యే తీరు.. ఇలా అన్నింటినీ పరిశీలిస్తారు. ఉన్నత స్థాయిలో పరిశోధనలు జరిపేందుకు పీజీ, డాక్టరేట్‌తోపాటుగా స్కూబా డైవింగ్ సర్టిఫికేషన్ అవసరం అవుతుంది.

మెరైన్ ఇంజినీర్

బోట్లు, ట్యాంకర్లు, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లు, సబ్‌మెరైన్లు, నౌకలు, ఆఫ్‌షోర్ ప్లాట్‌ఫామ్స్, డ్రిల్లింగ్ ఎక్విప్‌మెంట్, ఇతర బేసిక్ స్ట్రక్చర్స్ తయారీలో వీరే కీలకంగా వ్యవహరిస్తారు. డ్రిల్లింగ్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా వీరు సముద్ర తీరానికి దూరంగా కూడా పనిచేయవచ్చు. బోట్లు, షిప్పుల అవసరానికి తగిన విధంగా మెషినరీ, వెంటిలేషన్ సిస్టమ్స్, ఎలక్ట్రికల్ సిస్టమ్స్, ప్రొపల్షన్, స్టీరింగ్ సిస్టమ్ తయారీలో పాల్గొంటారు. మెరైన్ ఇంజినీరింగ్, టెక్నాలజీ, నేవల్ ఆర్కిటెక్చర్.. వంటి కోర్సుల ద్వారా ఈ కెరియర్‌లోకి ప్రవేశించవచ్చు.

ఆప్టికల్ ఇంజినీర్

ఆప్టికల్ ఇంజినీర్లు నౌకల్లో ఉండే కెమెరాలు, టెలిస్కోప్‌ల వంటి వాటికి లెన్సులను, అవసరమైన ఇతర విడిభాగాలను అభివృద్ధి చేస్తారు. ఆప్టికల్ సిస్టమ్స్ తయారీలో వీరిది ముఖ్యపాత్ర. సముద్రాలు, ఇతర నీటి ఉపరితలాలపై పనిచేసే సమర్థమైన ఆప్టికల్ సిస్టమ్స్‌ను ఆవిష్కరిస్తారు.

● హైటెక్ టెలిస్కోప్స్, పెరిస్కోప్స్, ఓడపై ఉండేవారు చూసేందుకు ఉపయోగపడే ఇతర వస్తువుల తయారీకి ఆప్టికల్ ఇంజినీర్లు అవసరం. ఇంజినీరింగ్‌లో ఈ విభాగాన్ని ఎంచుకోవడం, ఇంటర్న్‌షిప్స్ ద్వారా కనీస అనుభవం సంపాదించి ఈ కెరియర్‌లోకి వెళ్లొచ్చు.



కమర్షియల్ డైవర్

నీలపై ఉండే మనుషులకు కొన్ని ప్రత్యేక సందర్భాల్లో సముద్ర అంతర్భాగాల్లోకి వెళ్లాల్సి వస్తుంది. ఇలా వెళ్లేందుకు ప్రత్యేకమైన నైపుణ్యాలు అవసరం. వాటిని సాధన చేసేవారే కమర్షియల్ డైవర్. సరదాగా స్కూబా డైవింగ్ చేసినట్లు... వీరు ప్రత్యేక కారణాల కోసం డైవింగ్ చేస్తారు. అందులో భాగంగా సముద్ర అంతర్భాగంలో ఉండే వస్తువులను/జీవులను పరిశీలించడం, అవసరమైన వాటిని అక్కడ ఉంచడం, ఏవైనా మరమ్మతులు చేయడం, అవసరం లేని వాటిని తీసివేయడం చేస్తుంటారు. ఫొటోగ్రఫీ కోసం, సినిమా షూటింగ్‌ల కోసం కూడా ఇలా డైవింగ్ అవసరం అవుతుంది. వీరు తరచూ పోలీసులు, నిర్మాణ సంస్థలు, షిప్‌యార్డుల కోసం పనిచేస్తుంటారు. దీనికి కనీస విద్యార్హత సరిపోతున్నా.. నైపుణ్యం మాత్రం ఉన్నత స్థాయిలో ఉండాలి. ముఖ్యంగా నీటి అడుగున చీకటి, ఒత్తిడిలో మసలగలిగే శిక్షణ తర్వాతే ఇందులోకి ప్రవేశించగలరు.

మెరైన్ సైంటిస్ట్

వీరు సముద్ర అంతర్భాగ పరిశోధకులు. ప్రభుత్వ సంస్థలు, యూనివర్శిటీలు, ప్రైవేటు రిసెర్చ్ సంస్థలు, ఆయిల్, వాటర్, గ్యాస్ కంపెనీలతో కలిసి పనిచేస్తారు. నీటిలో ఉండే వివిధ రసాయనాలను, జియోలాజికల్ అంశాలను పరిశోధిస్తారు. మెరైన్, మెరైన్ జియోసైంటిస్టులు సముద్ర అంతర్భాగాలను పరిశీలించి సహజంగా వచ్చే మార్పులను అంచనా వేస్తారు. నీటి నుంచి శాంపిళ్లను సేకరించడం, ల్యాబ్‌లో వాటిని పరిశోధించడం, ఇన్‌సైట్స్ తయారీ.. ఇలా పనితీరు సాగుతుంది. ఇందులో ప్రవేశించదలచిన అభ్యర్థులకు ఉన్నత విద్యార్హతతోపాటు బలమైన అనలిటికల్, రీజనింగ్ నైపుణ్యాలు అవసరం. వివిధ సాఫ్ట్‌వేర్స్‌ను ఉపయోగించే సాంకేతిక సామర్థ్యంతో పాటు ఫీల్డ్‌లో పనిచేసే ప్రాక్టికల్ నైపుణ్యాలు తప్పనిసరిగా ఉండాలి.

ప్రభుత్వ ఉద్యోగాలు

రైల్వేలో అసిస్టెంట్ లోకో పైలట్ పోస్టులు

5,696 అసిస్టెంట్ లోకో పైలట్ (ఏఎల్‌పీ) పోస్టులను భర్తీ చేసేందుకు రైల్వే శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

ఆర్ఆర్‌బీ రీజియన్లు: అహ్మదాబాద్, అజ్‌మేర్, బెంగళూరు, భోపాల్, భువనేశ్వర్, బిలాస్‌పూర్, చండీఘర్, చెన్నై, గువాహటి, జమ్ము అండ్ శ్రీనగర్, కోల్‌కతా, మాల్దా, ముంబయి, ముజఫర్‌పూర్, పట్నా, ప్రయాగ్‌రాజ్, రాంచీ, సికింద్రాబాద్, సిలిగురి, తిరువనంతపురం, గోరఖ్‌పూర్.

అర్హత: అభ్యర్థులు మెట్రిక్యులేషన్‌తో పాటు సంబంధిత ట్రేడులో ఐటీఐ పూర్తి చేసి ఉండాలి. లేదా మెకానికల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ లేదా ఆటోమొబైల్ ఇంజినీరింగ్‌లో మూడేళ్ల డిప్లొమా చేసినవారూ అర్హులే.

వయసు: 01-07-2024 నాటికి 18-30 సంవత్సరాల మధ్య ఉండాలి.

దరఖాస్తు ఫీజు: ఎస్సీ, ఎస్టీ, మాజీ సైనికోద్యోగులు, మహిళలు, ట్రాన్స్‌జెండర్, మైనారిటీ, ఈబీసీ అభ్యర్థులకు రూ.250. ఇతరులకు రూ.500.

ఎంపిక: రాత పరీక్షలు(సీబీటీ-1, 2), డాక్యుమెంట్ వెరిఫికేషన్, మెడికల్ ఎగ్జామినేషన్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 19-02-2024

వెబ్‌సైట్: https://indianrailways.gov.in/

ఎన్‌హెచ్‌ఏఐలో డిప్యూటీ మేనేజర్‌లు

న్యూదిల్లీలోని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ప్రాతిపదికన 60 డిప్యూటీ మేనేజర్ (టెక్నికల్) పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ/ ఇన్‌స్టిట్యూట్ నుంచి సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ.

వయసు: 30 ఏళ్లు మించకూడదు.

ఎంపిక: యూపీఎస్సీ 2023లో నిర్వహించిన ఇంజినీరింగ్ సర్వీసెస్ ఎగ్జామినేషన్, పర్సనాలిటీ టెస్ట్ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 15-02-2024.

వెబ్‌సైట్: https://nhai.gov.in/

ఎన్ఎండీసీలో..

హైదరాబాద్‌లోని ఎన్ఎండీసీ సీఎస్ఆర్ ఫౌండేషన్ కాంట్రాక్ట్ ప్రాతిపదికన 16 పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

- హెడ్- ఎన్ఎండీసీ సీఎస్ఆర్ ఫౌండేషన్: 01
- ప్రాజెక్ట్ మేనేజర్: 01
- మానిటరింగ్ అండ్ ఎవాల్యుయేషన్ ఆఫీసర్: 01
- ఆఫీస్ మేనేజర్: 01
- డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్లు: 07
- బ్లాక్ కోఆర్డినేటర్లు: 05

అర్హత: సంబంధిత విభాగంలో సీఏ/ డిగ్రీ/ పీజీతో పాటు పని అనుభవం.

ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31.01.2024.

వెబ్‌సైట్: https://www.nmdc.co.in/

నోటిఫికేషన్స్

ప్రవేశాలు

డా.బీఆర్ అంబేడ్కర్ వర్సిటీలో యూజీ, పీజీ

హైదరాబాద్‌లోని డా.బి.ఆర్. అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ 2024-25 విద్యా సంవత్సరానికి దూరవిద్యా విధానంలో యూజీ, పీజీ, డిప్లొమా, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌లలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. తెలుగు రాష్ట్రాల్లోని 22 అధ్యయన కేంద్రాల్లో అభ్యర్థులు ప్రవేశాలు పొందవచ్చు.

- **యూజీ:** బీఏ, బీకాం, బీఎస్సీ
- **పీజీ:**

1. ఎంఏ: జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్/ ఎకనామిక్స్/ హిస్టరీ/ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్/ పొలిటికల్ సైన్స్/ సోషియాలజీ/ ఇంగ్లిష్/ తెలుగు/ హిందీ/ ఉర్దూ

2. ఎమ్మెస్సీ: సైకాలజీ/ బోటనీ/ కెమిస్ట్రీ/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫిజిక్స్/ జువాలజీ

3. ఎంకాం

4. ఎంఎల్ఐఎస్సీ

5. బీఎల్ఐఎస్సీ

6. డిప్లొమా: సైకలాజికల్ కౌన్సెలింగ్/ మార్కెటింగ్ మేనేజ్‌మెంట్/ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్/ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్/ ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్/ ఎన్విరాన్‌మెంటల్ స్టడీస్/ రైటింగ్ ఫర్ మాస్ మీడియా ఇన్ తెలుగు/ హ్యూమన్ రైట్స్/ కల్చర్ అండ్ హెరిటేజ్ టూరిజం/ విమెన్స్ స్టడీస్.

7. సర్టిఫికెట్: ఫుడ్ అండ్ న్యూట్రిషన్/ లిటరసీ అండ్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్/ ఎన్‌జీవోస్ మేనేజ్‌మెంట్/ ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్

వ్యవధి: యూజీకి మూడేళ్లు, పీజీకి రెండేళ్లు, ఎంఎల్ఐఎస్సీ/ బీఎల్ఐఎస్సీ/ డిప్లొమాకు ఏడాది, సర్టిఫికెట్ ప్రోగ్రామ్‌కు ఆరు నెలలు.

అర్హత: కోర్సును అనుసరించి పదో తరగతి, ఇంటర్మీడియట్, డిప్లొమా, డిగ్రీ.

రిజిస్ట్రేషన్, ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ: 31-01-2024.

వెబ్‌సైట్: www.braouonline.in/UGFirstyear/FirstHome.aspx

ఎఫ్‌టీఐఐ, పుణెలో పీజీ డిప్లొమాలు

పుణెలోని ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీఐఐ) 2024-25 విద్యా సంవత్సరానికి టీవీ వింగ్ పీజీ సర్టిఫికెట్ కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

1. ఏడాది పీజీ సర్టిఫికెట్ (స్పెషలైజేషన్ ఇన్ డైరెక్షన్): 11 సీట్లు

2. ఏడాది పీజీ సర్టిఫికెట్ (స్పెషలైజేషన్ ఇన్ ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ): 11 సీట్లు

3. ఏడాది పీజీ సర్టిఫికెట్ (స్పెషలైజేషన్ ఇన్ వీడియో ఎడిటింగ్): 11 సీట్లు

4. ఏడాది పీజీ సర్టిఫికెట్ (స్పెషలైజేషన్ ఇన్ సౌండ్ రికార్డింగ్ అండ్ టెలివిజన్ ఇంజినీరింగ్): 11 సీట్లు

అర్హత: ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ లేదా తత్సమానం.

ఎంపిక: రాత పరీక్ష, ఓరియంటేషన్, ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.1200. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులకు రూ.600.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 04-02-2024.

వెబ్‌సైట్: https://www.ftii.ac.in/

ఐఐఎం రాంచీలో పీహెచ్‌డీ

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ రాంచీ 2024 విద్యా సంవత్సరానికి పీహెచ్‌డీ ప్రోగ్రామ్‌లో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

విభాగాలు: ఎకనామిక్స్, ఫైనాన్స్ అండ్ అకౌంటింగ్, ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ అండ్ బిజినెస్ అనలిటిక్స్, లిబరల్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్, మార్కెటింగ్, ఆర్గనైజేషన్ బిహేవియర్ అండ్ హ్యూమన్ రిసోర్స్, ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్, స్ట్రాటజీ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్.

అర్హత: కనీసం 60శాతం మార్కులతో సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.

దరఖాస్తు రుసుము: ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు రూ.1000. ఇతరులకు రూ.2000.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 20-03-2024.

వెబ్‌సైట్: https://iimranchi.ac.in/phd

ఎన్ఐటీ సూరత్‌కల్‌లో ఎంబీఏ

సూరత్‌కల్‌లోని ఎన్ఐటీ కర్ణాటక, స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్, సోషియల్ సైన్సెస్ అండ్ మేనేజ్‌మెంట్ 2024-26 విద్యా సంవత్సరానికి ఎంబీఏలో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

ఎంబీఏ (రెండేళ్ల ఫుల్ టైం డిగ్రీ): 80 సీట్లు

అర్హత: గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుంచి ఏదైనా విభాగంలో బ్యాచిలర్ డిగ్రీతో పాటు క్యాట్-2023 లేదా మ్యాట్ (సెప్టెంబర్ 2023/ డిసెంబర్ 2023) లేదా గేట్ 2023/ 24 స్కోరు.

సీటు కేటాయింపు: క్యాట్/ మ్యాట్/ గేట్ స్కోర్, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూ, అనుభవం ఆధారంగా.

దరఖాస్తు రుసుము: ఓసీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులకు రూ.600; ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు అభ్యర్థులకు రూ.150).

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 03-04-2024.

దరఖాస్తు హార్డుకాపీ స్వీకరణకు చివరి తేదీ: 08-04-2024.

ఎంపిక తేదీలు: 22-04-2024, 25-04-2024.

వెబ్‌సైట్: https://www.nitk.ac.in/

ఎన్ఐటీ కాలికట్‌లో ఎంబీఏ

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలికట్ ఎంబీఏలో ప్రవేశానికి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.

(రెగ్యులర్-క్యాట్/ఇండస్ట్రీ- స్పాన్సర్డ్): 75 సీట్లు

అర్హత: కనీసం 60% మార్కులతో ఏదైనా బ్యాచిలర్ డిగ్రీతో పాటు క్యాట్ స్కోరు. సంబంధిత సంస్థల్లో రెండేళ్ల పారిశ్రామిక/ పరిశోధన అనుభవం.

ఎంపిక: క్యాట్ స్కోర్, జీడీ, పర్సనల్ ఇంటర్వ్యూ ఆధారంగా.

దరఖాస్తు రుసుము: రూ.1000. ఎస్సీ/ ఎస్టీ అభ్యర్థులకు రూ.500.

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 31-03-2024.

**జీడీ/ ఇంటర్వ్యూకు ఎంపి